విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

గంజాయి అడ్డాగా ఆంధ్ర ప్రదేశ్

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గంజాయి కి అడ్డగా ఆంధ్రప్రదేశ్ మారిపోయిందని, ప్రభుత్వ చేతకానితనం వల్లే రవాణా అధికంగా పెరిగిపోయిందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం విశాఖ జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో రాష్ట్రంలో యువత భవిష్యత్ నాశనం అయ్యాక గంజాయిపై ఉత్తరాంధ్ర పోలీసులు మీటింగ్ పెట్టినందుకు సంతోషి స్తున్నానని వ్యంగ్యంగా అన్నారు. గంజాయి అంతా ఒడిస్సా నుంచే వస్తుందని పోలీసు బాసులు చెప్పడం విడ్డూరంగా ఉందని, ఇది పచ్చి అబద్ధమని చెప్పారు. గంజాయి లో ఏపి నంబర్ వన్ అని నార్కోటిక్ వాళ్ళు ఇచ్చిన రిపోర్ట్ ను జగన్ రెడ్డి ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. జగన్ వ్యాపారమే చీకటి వ్యాపారమని, మద్యం రేట్లు పెంచే శాడని, చీఫ్ లిక్కర్ తయారీ చేసి ప్రజలపై వదులు తున్నాడ న్నారు. పరిపాలన చేతకాని వ్యక్తిగా జగన్ రెడ్డి చరిత్ర లో నిలిచిపోతాడనన్నారు. లక్ష్మీపురం వద్ద 800 గంజాయి పట్టుకున్నారని, దేశంలో 7.5 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే అందులో రెండు లక్షల కిలోల గంజాయి ఎపిలోనే దొరి కిందని నార్కోటిక్ చెప్పిందని గుర్తు చేశారు. ఏపీలో 1775 కేసులు నమోదు చేశారని, దేశంలో ఆహారాన్ని అందించడంలో ఏపి కి పేరుంది ఇపుడు గంజాయిని అందించడంలో ఏపీకి పేరొచ్చిందన్నారు. నర్సీపట్నం పరిధి లోనే గంజాయి రవాణా అవుతుందని, 10 తరగతి విద్యార్థులను రవాణాకి ఉపయోగిస్తున్నారని, ఇది పోలీసు లకు బాగా తెలుసన్నారు. ఉన్న పోలీసుల్లో సీఎం జగన్ సెక్యూరిటీ కోసం 2200 మంది పోలీసులు ఉపయోగించడం వలన రాష్ట్రంలో కేసులు పెరిగిపోయాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోవడం వల్లే రాష్ట్రంలో యువత నిర్వీర్యం అయిపోయిందనన్నారు. చార్జిషీట్ పెట్టిన కేసులో 4 వేలు కేసులు పెండింగ్ లో ఉన్నాయని, పట్టు కొని చార్జీ షీట్ వేయని ఆరు వేలు కేసులున్నా యన్నారు. ఈ సమావేశంలో మాజీ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్య దర్శి పాశర్ల ప్రసాద్,బైరెడ్డి పోతన్న రెడ్డి,పిఎస్ నాయుడు,గండి దేవుడు బాబు,ఎల్లపు శ్రీనివాసరావు, నడిగట్ల శంకర్రావు పాల్గొన్నారు.

మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ఇంటిని సందర్శించిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - ఆనందపురం : శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ సందర్భంగా ఆతిథ్యం ఇచ్చిన అనందపురం మండలం విద్యార్థి విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను నివాసంలో భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో సందడి చేశారు. అనంతరం శ్రీను ఇంట్లో ఆతిథ్యం తీసుకొని మండల నాయకులతో ముచ్చటించారు శాసనసభ్యులు తన ఇంటికి రావడం పట్ల వాణిజ్య భాగం అధ్యక్షులు చాలా ఆనందంగా ఉందన్నారు మీలాంటి నాయకులు సపోర్టు ఉంటే ఇంకా పార్టీ కోసం బలంగా కష్టపడతానని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, మండల కన్వీనర్ గన్రెడ్డి శ్రీను, మాజీ గ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు, సర్పంచ్ లంక రాంబాబు, ఎంపీటీసీ పల్లా రమణ, మాజీ ఎంపీటీసీ కోరాడ రమణారావు, కోరాడ ముసలి నాయుడు, ఎ ఏం సి డైరెక్టర్ రౌతు శ్రీను,పాండ్రంకి అప్పారావు, కోరాడ అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

5గురు ఉపాధ్యాయులపై పోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం జడ్డంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో లైంగిక వేధింపుల ఆరోపణలపై సస్పెండ్ అయిన 5గురు ఉపాధ్యాయుల పై పోక్సో కేసు నమోదు చేసినట్లు రాజవొమ్మంగి సిఐ షేక్ బాజిలాల్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధిత విద్యార్థినిల వాంగ్మూలం తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - కొమ్మాది : వెంకటేశ్వర విద్యాపీట్ స్కూలు లో మేడే ఉత్సవాలు లో భాగంగా మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. పేషెంట్లకు ఉచితంగా టెస్ట్‌లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్కూల్ చైర్మన్ వై.వెంకటేశ్వరులు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులో లేదని అన్నారు. మురికివాడల్లో రోగాల పట్ల అవగాహన అవసరం అన్నారు.రోటరీ క్లబ్, శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. 200మందికి చెకప్‌లు చేసి అందులో అవసరమైన రోగులకు ఆపరేషన్‌లు చేయాల్సి ఉందని వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్ వర్మ, ఇందు, ఐద్వా నాయకులు భారతి, రంగమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు, శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎ.రాజు సిఐటియు నాయకులు చిన్న, రవి, రమేష్ మదురవాడ పరిసర కోలనీల నుండి ప్రజలు పాల్గొన్నారు.

ఏకో టూరిజం ద్వారా కొత్త ప్రాజెక్టులు

డీఎఫ్ఓ వినోద్ కుమార్

విశాలాంధ్ర - అనంతగిరి : ఎకో టూరిజం ద్వారా కొత్త ప్రాజెక్టులను ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు డిఎఫ్ఓ వినోద్ కుమార్ తెలిపారు మండలంలో గల చిలకలగడ్డ ఫారెస్ట్ తానా వెనకవైపు ఉన్న కొండపై ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు పలువురు ట్రెక్కింగ్ ఔత్సాహితులతో కలిసి ఆయన కొండపైకి ఎక్కారు కొండ చివర భాగానికి చేరుకొని అక్కడ వ్యూ పాయింట్ ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉన్నట్లు గమనించినాయన దానికి గుర్తుగా ఓ జెండాను అక్కడ ఏర్పాటు చేశారు అలాగే ఆ ప్రదేశంలో ఏ కోర్టురిజం ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు ఏకో టూరిజం ద్వారా పర్యటకులను ఆకట్టుకునేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు అలాగే ట్రెక్కింగ్ కోసం వచ్చిన వారికి అటవీ ప్రాంతంలో ఉండే వింతలు విశేషాలను వివరించారు తెల్లవారుజామున ఆహ్లాదకర వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఉత్సాహాన్ని ఇచ్చిం ది ఏజెన్సీ ముఖద్వారం చిలకల గడ్డ కావడంతో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఈది సరైన ప్రదేశం అని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో రేంజర్ దుర్గాప్రసాద్ ఫారెస్ట్ అధికారులు సత్యం శ్రీహరి సీతారాం ఇతర సెక్షన్ మరియు బీటు అధికారులు పాల్గొన్నారు.

ముకుడుపల్లి వాసులకు తీరని త్రాగునీటి కష్టాలు

పడకేసిన జలజీవన్ మిషన్ పనులు

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలోని బూదరాళ్ల పంచాయతీ ముకుడుపల్లి గ్రామంలో తీవ్ర త్రాగునీటి ఎద్దడితో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి వీలుగా ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా ఏడాది కిందట జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించారు. అనంతరం బోరు నిర్మించిన గుత్తేదారు మోటార్ బిగించకుండా నిరువయోగంగా వదిలేయడంతో బోరు ఏర్పాటు చేసిన గ్రామస్తులకు ఉపయోగపడని పరిస్థితి నెలకొంది. నిర్మించిన జలజీవన్ మిషన్ బోరును వినియోగంలోనికి తీసుకువచ్చి త్రాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు నేతలు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్ధాం తరంగా నిలిచిపోయిన జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించడంతోపాటు లక్షలాది రూపాయలు వ్యయంతో నిర్మించి నిరుపయోగంగా వదిలేసిన బోరుకు మోటర్ బిగించి వినియోగంలోనికి తీసుకువచ్చి తమ త్రాగునీటి కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

14 నుంచి చదరంగం పోటీలు

విశాలాంధ్ర - నర్సీపట్నం : అనకాపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న నర్సీపట్నం నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో జిల్లాస్థాయి ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు అనకాపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. తిరుపతిలో జరుగు రాష్ట్రస్థాయి ఓపెన్ క్యాటగిరీకి నలుగురు, విజయవాడలో జరుగు మహిళల కేటగిరీకి నలుగురిని ఎంపిక చేయడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రికార్డు సమయంలో ఏయూ హైడ్రోజన్ సెన్సార్ ఆవిష్కరణకు పేటెంట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారత ప్రభుత్వ పేటెంట్ల నియంత్రణ సంస్థ ఆంధ్ర యూనివర్సిటీ ఆవిష్కరణలలో "మెటల్ ఫ్రీ హైడ్రోజన్ సెన్సార్, దాని తయారీ విధానం"కి పేటెంట్ మంజూరు చేసింది. సాధా రణంగా పేటెంట్ మంజూరి కి పట్టే ప్రామాణిక నాలుగు నుండి ఐదు సంవత్సరాల సమయానికి భిన్నంగా పదకొండు నెలల రికార్డు వ్యవధిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పేటెంట్ మంజూరు అయిందని వర్సిటీ అధి కారులు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతున్న ఉన్నత నాణ్యత పరిశోధనలకు బల మైన సూచిక గా ఇది నిలుస్తుంది అన్నారు. హైడ్రోజన్ ఎకానమీ వృద్ధికి సిద్ధంగా ఉన్నందున మెటల్ రహి త హైడ్రోజన్ సెన్సార్ హైడ్రోకార్బన్ ఇతర ప్రాసెసింగ్ పరిశ్రమలలో దాని అప్లికేషన్ను కనుగొంటుందని ఆయన అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీకి పేటెంట్లు తెచ్చి నందుకు డిపిఐఐటి ఐపిఆర్ చైర్, సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ప్రొఫెసర్ హనుమంతు పురుషోత్తంను ఈ సంద ర్భంగా ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య పీవిజిడి ప్రసాదరెడ్డి అభినందించారు. కాగా ఈ పరిశోధనకు కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కలిదిండి సురేష్ బాబు, ప్రొఫెసర్ కె. బసవయ్య నాయకత్వం వహించారు. పరి శోధనా బృందంలో తోకల నాని, వల్లే కృష్ణ వేణి ఉన్నారు. మెటల్ ఫ్రీ హైడ్రోజన్ సెన్సార్ అభి వృద్ధికి పరిశోధన ప్రాజెక్ట్ సైన్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నా లజీ ప్రభుత్వం నిధులు సమకూర్చింది. భారతదేశం యొక్క పేటెంట్ దాఖలు మరియు ప్రాసిక్యూషన్ నవల పేటెంట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జరిగింది.

యువకునిపై కత్తితో దాడి

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని అడ్డూరు గ్రామానికి చెందిన యువకుడుపై కత్తితో దాడి చేశారు. అడ్డూరుకు చెందిన సానబోయిన దేముడుబాబు(24) పై ఒక కత్తితో దాడి చేయగా, అతన్ని స్థానికులు విశాఖపట్నం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. వివాహేతర సంబంధం వలన ఈ దాడి జరిగిందని అంటున్నారు. కత్తితో ఎవరు దాడి చేశారు, ఎందువలన జరిగింది అనేది పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య : మండలంలోని అన్నవరం గ్రామం రేవల్లి వెళ్లేదారిలో మామిడి తోటలో అన్నవరం గ్రామానికి చెందిన పొట్నూరు హరి (39) అనే వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.

ల్యాండ్ పూలింగ్ లో రైతులు వద్ద తీసుకున్న భూములను తిరిగి వారికి అప్పగించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి మండలంలో ల్యాండ్ ఫులింగ్ కింద ప్రభుత్వానికి భూములు ఇచ్చిన రైతులకు వెంటనే భూములు అప్పగించాలని అనకాపల్లి అఖిల పక్ష పార్టీల సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.గత రెండు సంవత్సరాల క్రితం జగనన్న ఇంటి పథకం అమలు చేయుటలో భాగంగా ప్రభుత్వం జి.ఓ.నెంబరు 72 ని తీసుకు వచ్చిందని, ఈ జి.ఓ.ప్రకారం ఒక్క అనకాపల్లి మండలంలోనే సుమారు 11 వందల ఎకరాల డి ఫారం, ఇతర సాగు భూములను పేద రైతుల నుండి స్వాదీనం చేసుకుందని నాయకులు చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న భూములకు ప్రత్యామ్నాయ భూములు అప్పగించకుండ ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతుందని నాయకులు అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలోనే నెహ్రూచౌక్ జంక్షన్ లో నిరసన దీక్షలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించటం లేదని అన్నారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగ ఈ నెల 15 సోమవారం నాడు అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం, ప్రదర్శన ధర్నా చేయాలని అఖిలపక్ష పార్టీలు నిర్ణయించారు. అందులో భాగంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో కరపత్రాలను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ.ఆర్.గంగాధర్, దాసరి సంతోష్, టేకుప్పడి సంతోష్, సిపిఐ నాయకులు వై.ఎస్.భద్రం, సిపిఎం నాయకులు ఎ.బాలకృష్ణ, ఆమ్ ఆజ్మీ పార్టీ నాయకులు కొణతాల హరినాథ్ మ్మొదలగువారు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - ముంచింగిపుటు : ప్రతి ఒక్కరూ సమాజంలో మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత తీసకోవాలసిన భాధ్యత అని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో పర్యావరణహిత జీవనశైలి అనే కార్యక్రమాన్ని స్థానిక అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ సీతమ్మ వైస్ ఎంపీపీ సత్యనారాయణ ఫారెస్ట్ అధికారులు విద్యార్థులు అందరూ కలిసి మండల కేంద్రంలో చెత్తను తొలగించారు,ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ పచ్చదనాన్ని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికి కి ఉందన్నారు మొక్కలు నాటడం మానవుల జీవన విధానంలో భాగం కావాలని ఆమె పిలుపునిచ్చారు, కాలుష్యం నుండి విముక్తి పొందాలంటే పచ్చదనాన్ని పరిరక్షించుకోవాలని అలాగే వ్యాపారస్తులు వినియోగదారులు ప్లాస్టిక్ వాడకం సైతం తగ్గిస్తే రానున్న తరాలకు మంచి చేసిన వారు అవుతామని ఆమె పిలుపునిచ్చారు, ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్ధాలు కలుగుతుందని,ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటడం వలన పర్యావరణ పరిరక్షణను కాపాడుకునేవారు అవుతామని ఆమె అన్నారు,ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి చంద్రశేఖర్, వైసీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రావు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ నారాయణ పడాల్ కార్తీక్ బీట్ ఆఫీసర్స్ రుక్మిణి శ్రీను వెంకటపతి రాజు వైసీపీ నేతలు జయదేవ్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర - మధురవాడ : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖ, పోలాకి శ్రీనివాసరావు వారి సూచనల మేరకు సరఫరా మెరుగు పరిచే పనులు చేపడుతున్న కారణంగా మధురవాడ, భీమిలి సబ్ స్టేషన్ల పరిధి లో పలు ప్రాంతాల లో(మే 12 శుక్రవారం)నేడు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, వినియోగ దారులు గమనించి సహకరిం చాలని ఆయా సబ్స్టేషన్ల ఏ.ఇ.ఇ లు తమ ప్రకటనల లో కోరారు. 33/11కే వి. పీ ఎం పాలెం సబ్ స్టేషన్ లో 11కేవి. స్టేడియం ఫీడర్ నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా . ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా అంతరాయం కలుగుతుంది. అంతరాయం కలిగే ప్రాంతాలు: మీదిలాపురి 100 అడుగుల రోడ్, ఎస్‌బీఐ, ఐసిఐసీఐ బ్యాంకు, కృష్ణా లేఔట్, పిలకవానిపాలెం, ఓల్డ్ మధురవాడ మెట్ట,యంవివి ఓజోన్ ప్రాంతం, సాయి బాబా గుడి, యస్స్.యస్స్ 4-11,12, 13,-98,-89 మొదలగు ప్రాంతాలలో సరఫరా నిలిపి. వేయడం జరుగుతుంది.

నేటి నుంచి 17 వరకు విజయవాడలో మహాయజ్ఞం

విశాలాంధ్ర - యలమంచిలి : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఈ నెల 12 నుండి 17వ తేదీ వరకు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం విజయ వాడలో అష్టోత్తర శతకుండాత్మక చండీ(108), రుద్ర, శ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞము నిర్వహిస్తున్నట్టు యలమంచిలి శ్రీ లోకల్ ఫండ్ సత్రం కార్య నిర్వహణాధికారి(ఈఓ) టీ.సాంబశివరావు తెలిపారు. ఈ మహా యజ్ఞానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు దీక్షాధారణ చేయునట్లు తెలిపారు. ఈ ఐదు రోజుల మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఉదయం పూజలు, అభిషేకాలు, హెరీమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యలమంచిలి అధికారులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మహా యజ్ఞానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి యజ్ఞమును వీక్షించి తీర్థమును, యజ్ఞ ప్రసాదమును స్వీకరించాలన్నారు.

పంటలను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - పద్మనాభం : రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాను సారము పద్మనాభ మండలం బిజెపి కార్యాలయంలో ఈరోజు బాధితుల వినతుల స్వీకరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ప్రభుత్వము కొనుగోలు చేయటం లేదని నగర గ్రామీణ పరిసరాలలో భూకబ్జాలు అధికంగా జరుగు తున్నాయని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉంటున్నారని వ్యాపారవేత్తలు పారిశ్రామికవేత్తలు వ్యాపార నిమిత్తము పక్క రాష్ట్రాలకు తరలి వెళుతున్నారని దీనిని అరికట్టవలసిన బాధ్యత అన్ని పార్టీల మీద ప్రజల మీద ఆధారపడి ఉన్నదని ఈ విషయమై భారతీయ జనతా పార్టీ ఈ కార్యక్రమం చేపట్టినదని దీనికి ప్రజా స్పందన అవసరమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప్పాడ అప్పారావు ప్రసంగిస్తూ అధికారుల్లో లంచగొండితనం ఎక్కువైనదని ఎస్సీ కులముల వారి భూములను కబ్జా చేస్తున్న ప్రభుత్వము పట్టించుకోవటం లేదని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీ రెడ్డిపల్లి శ్రీనివాసరావు మండల ప్రధాన కార్యదర్శులు మహంతి అప్పల రమణ పాలూరి కృష్ణారావు సారిక ప్రకాష్ రావు హంస మహేష్ వీ.వరదేశి నాయుడు కే అప్పారావు ఎం పెంటయ్య గణేష్ మొదలగువారు పాల్గొన్నారు.

గిరి గ్రామాల్లో వికసించిన మే పుష్పాలు

ఆహ్లాద భరితులవుతున్న స్థానికులు

విశాలాంధ్ర - అరకులోయ : ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ మండల పరిసరాల ప్రాంతం ఐన జనంగుడ గ్రామంలో ఓ ఇంటి పెరటి తోటలో మే పుష్పాలు వికసిస్తు స్థానికులకు కనువిందు చేస్తున్నాయి. కేవలం మే నెలలో మాత్రమే వికసించి ఆనందంగా కనిపించి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని చూపరులను అమితంగా మైమరిపిస్తోంది. ఇటీవల కాలంలో అరకులోయ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురు స్తుండడంతో ఉద్యానవనంలో, తోటలోఇంటి పెరట్లో మే పుష్పాలు వికసిస్తాయి. వికసించిన మే పుష్పాలకు ఫోటోలు తీస్తూ వాట్సప్‌లో స్టేటస్ పెట్టుకొంటూ మే పుష్పాల అందలలను వర్ణిస్తుండడం ఇక్కడ కనిపిస్తుంది. అరకులోయ అందాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు మే పుష్పాలతో సెల్ఫీలు, ఫోటోలు దిగడం ఈ పుష్పాల ఫొటోస్‌ను తమ స్నేహితులకు పంపించటం, ఫేస్ బుక్ లో అప్లోడ్ చెయ్యడం జరుగుతుందని చెప్పక తప్పదు. మే పుష్పాల అందాలను తిలకించడానికి పర్యాటకులు అత్యంత ఆశక్తి కనబరచడం చూస్తే ఆ పుష్పాల అద్భుత అందాలకు ఎంత ప్రఖ్యాతి ఉందో ఇటే అర్ధం అవుతుంది.

ఇండోర్ స్టేడియంను సందర్శించిన జిల్లా కలెక్టర్ రవిపఠాన్ శెట్టి

విశాలాంధ్ర - పరవాడ : పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ వినతి మేరకు ఈ.భోనంగి రెవెన్యూ గొర్లివానిపాలెం పంచాయతీ పరిధిలో ఇటీవల ప్రారంభమైన ఇండోర్ స్టేడియంను అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపఠాన్ శెట్టి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులను పరిశీలించారు. బుష్ క్లియరెన్స్, జంగిల్ క్లియరెన్స్ చేసి పెండింగ్ లో ఉన్న నిర్మాణాలను త్వరిత గతిన చేపట్టాలని అధికారులకు సూచించారు, అలాగే బౌండరీలు వెంటనే ఫిక్స్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైలా సన్యాసిరాజు, వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గొర్లి గోపాలకృష్ణ, ఎంపీడీఓ వి.హేమసుందరరావు, తహసీల్దార్ ప్రకాశరావు, వివిధ శాఖల అధికారులు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కి ఘన స్వాగతం పలికిన నగర మేయర్

విశాలాంధ్ర - గోపాలపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ పర్యటనలో భాగంగా ఆయన గురువారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, తదితరులు పుష్ప గుచ్ఛాలు అందజేసి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం కి ప్రత్యేక హెలికాప్టర్లో మంత్రి గుడివాడ అమర్నాథ్, టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి బయలుదేరి వెళ్లారు.

ధర్మ ప్రచారం ద్వారా హిందువులలో చైతన్యం

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : ధర్మ ప్రచారం ద్వారా హిందువులలో మంచి చైతన్య వస్తుందని కౌన్సిలర్ గొర్లె సంధ్య అన్నారు. గురువారం ఉదయం సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొక్కిరాపల్లి అగ్రహారంలో ఇంటింటా ధర్మ ప్రచారంలో భాగంగా డోర్ స్టిక్కర్లు, కరపత్రాలు పంపిణీ చేసే కార్యక్రమం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటంలో సమరసత సేవా ఫౌండేషన్ అనే హిందూ ధర్మ సంస్థ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందువులకి చైతన్యం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారకులు ఆడారి గంగాధర్, మహిళా సహకా కన్వీనర్ గొర్లె వరలక్ష్మి, మండల సహయ కన్వీనర్ పామల శ్రీను, అప్పలనాయుడు,ధార్మిక సమితి సభ్యులు పాల్గొన్నారు.

58వ వార్డులో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ నియోజక వర్గంలో గత కొద్ది రోజులుగా ఎండలు తీవ్రత పెరిగి అధిక ఉష్ణోగ్రతలతో ప్రయాణికులు, బాటసారులు ప్రధాన ప్రాంతాల్లో త్రాగు నీరు లేక వడదెబ్బలకు గురవుతున్నారని గ్రహించిన మహావిశాఖ నగరపాలక సంస్థ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలో 58 వార్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఏపీ ఎంఎస్ ఎంఈడిసి చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు, బాట సారులను దృష్టిలో ఉంచుకొని దాహార్తి తీర్చేందుకు జివిఎంసి వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తి తీర్చడం హర్షించదగ్గ విషయం అని తెలియజేసి, ఆనంద్ సొంత నిధులతోలి వేసవి తాపం తగ్గే వరకు జివిఎంసి చలివేంద్రాల్లో మజ్జిగ పంపిణీ చేయుటకు నిర్ణయించి దానికి తగ్గ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గులిగిందల లావణ్య వార్డ అధ్యక్షులు గులిగిందల కృష్ణ స్థానిక నాయకులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : గాజువాక నియోజకవర్గం పరిధిలోని చిన్న గంట్యాడ నుంచి గాజువాక వెళ్లే మెయిన్ రోడ్‌లో సెలెక్ట్ దగ్గర గృహ ప్రవేశానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాకర బాల 38 సంవత్సరాల మహిళ మృతి. వివరాల్లోకి వెళితే చోడవరం నియోజకవర్గం పరిధిలోని ఇంటి పాలెం గ్రామంలో నివసిస్తున్న కాకర బాల భర్త పేరు కాకర రాజు షీలా నగర్‌లోని దగ్గర బంధువుల గృహప్రవేశం నిమిత్తం ఇంటి నుంచి బయలుదేరారు ఈ క్రమంలో చిన్న గంట్యాడ దరికి వచ్చేసరికి లారీ రూపంలో మృత్యువు కబలించింది. ఈ ప్రమాదం లో భర్త కాకర రాజుకు స్వల్ప గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నారు. సంఘటన స్థలానికి గాజువాక ట్రాఫిక్ పోలీసులు శాంతిభద్ర విభాగం పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ని పునరుద్ధరించి పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని కేజీహెచ్ తరలించారు.

నేడు విద్యుత్తు అంతరాయం

విశాలాంధ్ర - భీమిలి : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తేదీ 12/05/2023 శుక్రవారం అన్ని గృహ వాణిజ్య పారిశ్రామిక వినియోగదారులకు, మండలంలో బోయపాలెం, గంభీరం, కల్లివానిపాలెం, ఏపీఐఐసీ, వెల్లంకి, బొడ్డపాలెం, గారి పేట ,ఈ పంచా యతీలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆనందపురం ఏఈ సురేష్ కుమార్ తెలిపారు.

క్లాప్ డ్రైవర్ల అక్రమ అరెస్టులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీ లో పనిచేస్తున్న క్లాప్ డ్రైవర్స్ కు రూ. 18,500 నెలకు వేతనం చెల్లించాలని గత వారం రోజులుగా శాఖ విశాఖపట్నంలో నిరసన తెలియజేస్తున్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం వచ్చిన సందర్భంగా క్లాప్ డ్రైవర్లు యూనియన్ గౌరవ అధ్యక్షులు పి వెంకటరెడ్డి యూనియన్ నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వడానికి వెళుతుండగా అక్రమంగా అరెస్టు చేశారు. ముఖ్యమంత్రిని కలవడం కోసం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దకు వచ్చిన కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను, మున్సిపల్ యూనియన్ నాయకులను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు. ముఖ్యమంత్రిని కలవడానికి అనుమతించాలని గత రెండు రోజుల నుండి అధికారులను విన్నవించుకున్న కలవడానికి అవకాశం కల్పించకపోవడం సరైనది కాదని, కార్మికుల సమస్యలు ప్రజా సమస్యలు ముఖ్యమంత్రి వినే పరిస్థితుల లేకపోవడం అన్యాయమని నేతలు మండిపడ్డారు. సీఎం తెచ్చిన జీవో నెంబర్ 7 ను క్లాప్ డ్రైవర్లకు అమలు చేయాలని, నెలకు 18500 వేతనం చెల్లించాలని, పని భారం తగ్గించాలని, హెల్త్ అలవాన్సు అమలు చేయాలని తదితర డిమాండ్లతో గత ఏడాది కాలం నుండి ప్రభుత్వానికి ఉత్తర ప్రత్యు త్తరాలు రాసినప్పటికీ స్పందించకపోవడం సరైంది కాదన్నారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి, రాష్ట్రంలో కాం ట్రాక్టర్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పి నేడు మాట తప్పారన్నారు. కార్మికుల డిమాండ్లు తక్షణం పరిష్కారం చేయకపోతే ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా కుదురుతుంది చేస్తామని హెచ్చరించారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జీఓ 52 తీర్మానం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - రంపచోడవరం : ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివాసి జేఏసీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ మాట్లాడుతూ చింతూరు మండల కేంద్రంలో ఆదివాసి జెఎసి డివిజన్ స్థాయి సమావేశంలో వైస్ చైర్మన్ శీలం తమ్మయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి జల్లి నరేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలైనటువంటి బోయ వాల్మీకి బెంతు ఒరియా చీకటి జీఓ 52 ను అసెంబ్లీలో తీర్మానించడాన్ని ఆదివాసి జేఏసీ చింతూరు డివిజన్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని నిజమైన ఆదివాసీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రాబోయే రోజుల్లో ఆదివాసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే చింతూరు,కూనవరం, వి ఆర్ పురం,ఎటపాక, ఆదివాసి జేఏసీ మండల కమిటీలు ఎన్నిక 14 ,15 ,16, తేదీల్లో నిర్వహిస్తామని దీనిలో అన్ని ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల అనుబంధ గిరిజన విభాగాలు, ఉద్యోగ సంఘాలు వారి వారి మండల కేంద్రాల్లో జరిగేటటువంటి మండల కమిటీలు యువత అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే జూన్ రెండో వారంలో చింతూరు డివిజన్ కేంద్రంలో ఆదివాసి జేఏసీ జిల్లా స్థాయి భారీ బహిరంగ సభను తలపెట్టిందని ఆ సభను యావత్ ఆదివాసి యువత ఆదివాసి మేధావి వర్గం అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ సమా వేశంలో ఆదివాసి జేఏసీ డివిజన్ వైస్ చైర్మన్ శీలం తమ్మయ్య, సోడే మధుసూదన్ రావు, కుంజ శ్రీను, ఇల్లా చిన్నారెడ్డి, మడివి రాజు, కుంజా బాలకృష్ణ, పీసం దూలయ, కరణం లక్ష్మయ్య,ఉద్యోగ సంఘాలు సోడే నారాయణ, తిమ్మ సాయి, వెంకటరమణ సోడే బాలకృష్ణ, తోడం. దేశయ్య, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

చట్టరీత్యా దత్తత స్వీకరణలే ఉత్తమం : గొండు సీతారం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : చట్టరీత్యా పిల్లల స్వీకరణలే శత శాతం శ్రేయస్కరమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. మర్రిపాలెంలోని ప్రభుత్వ శిశు గృహకు చెందిన ఇద్దరు చిన్నారులును, కర్ణాటక రాష్ట్ర బెంగుళూరు వైట్ ఫీల్డ్ ప్రాంతానికి చెందిన ఎం.వినోద్ కుమార్ చంద్రమౌళి,శ్రీమతి దీప్తి దంపతులకు 8 నెలల వయసు గల అమ్మాయిని, అలాగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు తూర్పు కమ్మ పాలెంకు చెందిన టి.నాగరాజు, నాగమణి దంపతులకు 9 నెలల మగ చిన్నారిని చట్ట ప్రకారం అందజేసే కార్యక్రమాన్ని గురువారం శిశు గృహ ప్రాంగణంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, ఐ.సి.పి.ఎస్. డి.సి.పి.యు విభాగాలు చేపట్టాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చేతులు మీదుగా ఇరువురు దంపతులకు అంద జేశారు. అనంతరం సీతారాం వారితో మాట్లాడుతూ కన్న బిడ్డలు కంటే అధిక శాతం ప్రేమ, ఆప్యాయత, అనుబంధాల నడుమ వారిని పెంచి దేశ ప్రయోజ కులుగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో సమాజంలో కొంతమంది అనధికార దత్తతలలను ప్రోత్సహిస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఫిర్యాదుల రూపంలో అందు తున్నాయని అన్నారు. వీటన్నింటిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ప్రోత్సహించే వారిని, అనధికార దత్తతలలను చేపడుతున్న వారందరిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడమే కాకుండా నూటికి నూరు శాతం శిక్షలు పడేలా ప్రణాళికా యుతంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఎస్పీ లు,ఐసిడిఎస్ ప్రోజెక్ట్ డైరెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల తో పాటు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఈ చట్టం, శిక్షలుపై అధిక సంఖ్యలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అన్ని ప్రభుత్వ శాఖలను ఎప్పటికపుడు జాగృత పరుస్తునే ఉందని అన్నారు. అనధికార దత్తలపై అధికారులు, సిబ్బంది త్వరిత గతిన స్పందించి రాష్ట్రంలో శత శాతం చట్ట ప్రకారం దత్తతల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి,జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, శిశు గృహ మేనేజర్ ఎ.సుజాత, సోషల్ వర్కర్ ఎస్.వి.ఎస్. రామలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

'దళిత ద్రోహి జగన్ రెడ్డి' పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్థానిక పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన దళిత ద్రోహి జగన్ రెడ్డి పుస్తక ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజదీశ్వరరావు హాజరై మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 దళిత పథకాలను రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అని 33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారి మళ్ళించారని 12 వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములు బలవంతంగా స్వాధీనం చేసుకొని 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయని దళిత ద్రోహి జగన్ రెడ్డి అని దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే నెం.1 అని జగదీష్ అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేసి 7,748 మందికి ప్రయోజనం కల్పించిన ఇన్నోవాకార్లు, తదితర వాహనాల పథకం రద్దు చేసిన ద్రోహి జగన్ రెడ్డి కాదా అని నాలుగు ఎస్సీ నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చిన ద్రోహి ఈ జగన్ రెడ్డి అని జగదీష్ మండి పడ్డారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ మాట్లాడుతూ కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాసు,అయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారని జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మృతుల్లో 12 మంది దళితులే ఉన్నారని ప్రభుత్వ సలహా దారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం చేసి సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేదంటూ అసెంబ్లీ సాక్షిగా అవమానించిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. దళితుడు, తిరుపతి ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ మరణించగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించ దానికి వెళ్లకపోగా తిరుపతి ఎంపీ టికెట్ కూడా ఆ కుటుంబాన్ని కాదని మరోకరికి ఇచ్చారు. అదే వైసీపీ ఎమ్మెల్సీ చల్లా రామ కృష్ణారెడ్డి చనిపోతే హుటాహుటినా స్పెషల్ ఫ్లైట్లో వెళ్లి పరామర్శించి ఎమ్మెల్సీ పదవిని చల్లా కుమారుడు చల్లా భగీ రథరెడ్డికి కట్టబెట్టి మరణంలో కూడా కుల వివక్షత చూపిన సైకో జగన్ రెడ్డి కాదా అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యలక మల్లిబాబు మాట్లా డుతూ. రాజకీయ కక్ష సాధింపులు కోసం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జగన్ రెడ్డి దుర్వినియోగం చేస్తూ అడిగిన తెలుగు దేశం పార్టీ నాయకుల మీద అన్యాయంగా కేసులు పెడుతు న్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపా ధ్యక్షులు మైలపల్లి పోతురాజు, అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షులు తోటాడ విజయ్ కుమార్, దళిత నాయకులు సిహెచ్ సోమరాజు, బెల్లాన శ్రీనివాసరావు, సిమ్మిటి రామకృష్ణ, నేతల రాము, బోని గణేష్, లంబా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

నేడు మండలంలో విద్యుత్తు అంతరాయం

విశాలాంధ్ర - కోటవురట్ల : మండలంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరాను కొద్ది సమయం నిలిపివేస్తున్నట్లు నర్సీపట్నం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ పనులు, 33 కె.వి విద్యుత్ లైన్ ప్రాంతాల్లో చెట్లు కొమ్మలు తొలగింపు పనులు జరుగుతున్నందున అన్ని గ్రామాలకు ఆ సమయాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు, ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ఆయా పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రం పరిధిలో సంతరి పంచాయతీ పంత్రిమెట్ట గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ మినీ ఆయా పోస్టు భర్తీకి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణిదేవి గురువారం ఆమె తమ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పోస్ట్ కు దరఖాస్తు చేసే అభ్య ర్థులు ఆ గ్రామానికి స్థానికంగా నివాసం కలిగి ఉండాలని కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండా లన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, ఆధార్, కులధ్రువీకరణ జెరాక్స్ పత్రాలతో దరఖాస్తులను ఈనెల 18వ తేదీ సాయంత్రం 5గంటలలోగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయనీకి అందజే యాలని మరిన్ని వివరాలకు ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

విద్యుత్ వినయోగదారులకు విజ్ఞప్తి

విశాలాంధ్ర - అడ్డతీగల : అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ పరిధిలో నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల లో బాగంగా శుక్రవారం విద్యుత్ స్తంభాలు లైన్లు మారుస్తున్న కారణంగా గంగవరం అడ్డతీగల రామవరం రాజవొమ్మంగి మండల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ యూసఫ్ తెలిపారు.

తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం దూసరిపాము గ్రామం వద్ద రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం తిరుగుతున్న భారత్ బెంజ్ లారీ అదుపు తప్పి తుప్పల్లోకి దూసుకు పోయింది, ఎదురుగా ఎటువంటి వాహనాలు రాక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. వాహనాల తక్కువ వేగంతో వెళితే మంచిదని వారు అభిప్రాయం వ్యక్తం చేసారు.

14న జీ తెలుగు ఛానల్లో సరిగమప - గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర - విశాఖ సిటీ : జీ తెలుగు లో సరిగమప గ్రాండ్ ఫినాలే మే 14వ తేదీ ఆదివారం జరగనుందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఈ సంగీత ప్రయాణంలో 14వ సీజన్‌గా ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైందన్నారు. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్‌షిప్ గ్రాండ్? ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుందనీ, ఛాంపియన్స్? మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్? విన్నర్? ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్‌షిప్? గ్రాండ్? ఫినాలే ఎపిసోడ్‌ని జీ తెలుగు ఛానల్లో తప్పకుండా చూడాలని కోరారు. జనవరి నుంచీ ప్రతి వారం తమ ప్రదర్శనలతో అలరిస్తున్న సరిగమప కంటెస్టెంట్స్ ఈ వారం మరిన్ని అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పిం చేందుకు సిద్ధమయ్యారన్నారు. తుదిపోరులో తలపడేందుకు సిద్ధమైన కంటెస్టెంట్స్, మెంటర్స్? ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వారం ఎపిసోడ్? ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందనీ, ముఖ్య అతిథిగా ప్రముఖ సంగీతల దర్శకుడు మణిశర్మ హాజరవు తారన్నారు. ఎనర్జిటిక్? యాంకర్‌గా ప్రదీప్ వ్యవహరిస్తారని, హీరో అల్లరి నరేష్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

పోలీసుల అదుపులో నిందితుడు రమేష్

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల పరిధిలో గల లబ్బురు జంక్షన్ వద్ద గతంలో సుమారుగా 684 కిలోల గంజాయి కేసులో నిందితుడుగా ఉన్న బజంగి రమేష్ ని అదుపులో తీసుకుని అరెస్టు చేశామని స్థానిక ఎస్సై కే.రవీంద్ర తెలిపారు. స్థానిక ఎస్సై రవీంద్ర అందించిన వివరాల ప్రకారం జోలపు ట్టు పంచాయతీ బొంద్రు గూడా గ్రామానికి చెందిన రమేష్ గతంలో లబ్బూరు జంక్షన్ వద్ద 684 కిలోల గంజాయితో దొరికినా పరారీలో నిందితుడుగా ఉన్నాడనీ అతని కోసం గాలింపు చేసామని పోలీసులకు కళ్ళు కప్పి పరారీలో ఉండేవాడని బుధవారం ఎటికేలాకు రమేష్‌ను పట్టుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమండ్కు తరలించమని ఎస్ఐ అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పే స్లిప్‌లు ఇవ్వాలి

విశాలాంధ్ర - విమాడుగుల : మండలం విమాడుగుల మండలంలో జమ్మా దేవిపేట పంచాయితీలో ఉపాధి కూలీ తమ లు సమస్యలపై నిరసన తెలిపారు. గురువారం జమ్మిదిపేట గ్రామంలో ఉపాధి కూలీలు పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు ప్రతి వారం ప్లే షిప్పులు ఇవ్వాలని ఉపాధి కూలీలకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కె భవాని గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ నరసింహమూర్తి పాల్గొన్నారు.

టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - చింతపల్లి : . 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. మండలం లోని తాజంగి గ్రామపంచాయతీ పరిధిలో ఆ పార్టీ నాయకుడు పురుషోత్తం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, అధికార వైకాపా ప్రసారాస్త్రాలుగా ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆయా పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఐసిడిఎస్ ఎసిడిపిఓ రామలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి : అంగన్వాడి ఆయా పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసిడిఎస్ చింతపల్లి ఏసీడీపీఓ ఎం రామలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ పాడేరు డివిజన్, చింతపల్లి మండల పరిధిలోని తమ్మ ంగుల పంచాయతీ కుమ్మరి వంచుల అంగన్వాడి కేంద్రానికి సంబంధించి అంగన్వాడి ఆయా పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఈ పోస్టుకు ఆ గ్రామానికి చెందిన కోడలు అయి ఉన్న గిరిజన మహిళ అర్హులన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన, ఈ ఏడాది జూన్ 1 నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్ల లోపు వయసు కలిగిన గిరిజన మహిళ అయి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి 17వ తేదీని ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని దరఖాస్తుదారులు దరఖాస్తు తో పాటు పదవ తరగతి ఉత్తీర్ణత, కుల, నివాస ధ్రువపత్రాలను గజిటెడ్ సంతకాలు చేయించిన నకళ్ళతో పాటు పోస్ట్ ద్వారా గాని, స్వయంగా గాని కార్యాలయ పని దినములలో సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని ఆమె తెలిపారు

అప్పలనాయుడుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆనందపురం : ఉత్తమ ప్రతిభ కనబరిచిన హైస్కూల్ విద్యార్థిని ఘనంగా సన్మానించిన చైర్మన్ చందక అప్పల నాయుడు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఎస్ఎస్‌సి ఫలితాల్లో అనందపురం హై స్కూల్ చెందిన లంక మధుప్రియ (564) మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థిని హై స్కూల్ చైర్మన్ చందక అప్పల నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మధ్య తరగతి పిల్లలు ఉత్తమమైన మార్కులు పొందడం చాలా ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చేపట్టిన నాడు నేడు పథకం ఎంతో ప్రోత్సాహం ఇచ్చిందని తెలియజేశారు. ఇంకా హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమమైన ప్రతిభను కనబరచాలని పిల్లలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.

ఘనంగా దుర్గాలమ్మ వారి జాతర

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో వాడ నరసాపురం గ్రామ దేవత దుర్గాలమ్మ వారి జాతరను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు.భక్తులు తెల్లవారుజామున నుంచే అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ, చీర, రవికలను సమర్పించి అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.అమ్మవారి దర్శనానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు వచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

శ్రీమోదకొండమ్మతల్లి హుండీ ఆదాయం రూ. 29.5 వేలు

విశాలాంధ్ర - హుకుంపేట : మన్యం ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ. 29 వేల5 రూపాయలుగా ఆలయ కమిటీ సభ్యుడు అనీల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మూడు రోజుల జాతర అనంతరం కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు కలిసి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అమ్మవారి ఆలయంలో హుండీ ఆదాయం రూ.29.5వేలు నగదు, రెండు వెండి శాతమానాలు, అమ్మవారి లాకేట్, రెండు కంచుఘటాలు వచ్చాయని తెలిపారు. ఈ ఆదాయం ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ, ఉప సర్పంచ్ గోవింద్, మాజీ జెడ్పిటిసి కాసులమ్మ, కమిటీ మెంబర్స్ వెంకట్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిం పిల్లలకు ఉచిత విద్య : సలీంబాషా

విశాలాంధ్ర - రంపచోడవరం : పేద ముస్లిం పిల్లలకు ఉచిత విద్య అందించడానికి ప్రభుత్వం కోరుకుందని జిల్లా విద్యాశాఖ అధికారి యస్.కే.సలీం బాషా ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పేద ముస్లింలు తమ పిల్లలకు ఉచిత విద్య నందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఉచిత నిర్బంద విద్యా హక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) అనుసరించి ప్రైవేట్ పాఠశాలలో 1వ తరగతిలో పేద పిల్లలకు 25% సీట్లు కేటాయించి ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశాలు 2022-23 నుండి జి.ఒ.యం. యస్.నెం. 129 తేది. 15.07.2022 ద్వారా అమలులోకి వచ్చిందని తెలిపారు.

ఈ విద్యా సంవత్సరం నాకు (2023-24) ప్రైవేట్ అన్ ఎయిడెడ్ (సి బి యస్ ఈ/స్టేట్ సిలబస్) పాఠశాలలో 1వ తరగతిలో ఉచిత నిర్బంద విద్యా హక్కు చట్టం ఫిక్షన్ 11) అనుసరించి విక్రియ పూర్తి కాబడి 1 విద్యార్థికి 1 వ తరగతి లో ప్రైవేట్ (ఐ బి/ఐ సి యస్ /సి బి యస్ సి/ స్టేట్ సిలబస్) పాఠశాలలో సీట్ కేటాయించబడినది. తదుపరి ప్రభుత్వం 2 వ రౌండ్ ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగినది. ఈ ప్రవేశాలకు సంబంధించి ఈ జిల్లాలో గల ప్రైవేటు పాఠశాలలకు అండీ సంభందిత తనిఖీ అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఆన్లైన్‌లో మే 6వ తేదీ నుండి 15 వ తేదీ వరకు రిజిస్టర్ చేసుకోవాలి. లాటరీ పద్ధతిలో 22.05.2023 న ఎంపికలు చేపట్టబడును. దరఖాస్తుదారులు మీ దగ్గరలో ఉన్న - సచివాలయంలో ఫ్రీగా సియస్ఆర్ (%cse.ap.gov.in%) వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసు కోవచ్చును. ప్రభుత్వం 2వ రౌండ్ ప్రవే ఈ క్రింది విధముగా షెడ్యూల్ విడుదల అయినదని తెలియజేయడ మైనదనీ తెలిపారు. కావున ఈ అవకాశమును అర్హతగల విద్యార్థులు/విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి వారు అర్హులైన దరఖాస్తుదారులకు తెలియజేయడమైనదనీ తెలియజేశారు. ఉచిత నిర్బంద విద్య పై సందేహాలు నివృత్తికి సంభందిత మండల విద్యాశాఖాధికారి/ ఉప విద్యా శాఖాధికారి వారిని లేదా దగ్గరలో ఉన్న గ్రామ వార్డ్ సచివాలయముల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ ను సంప్రదించా లాని తెలిపారు.

జీసీసీ హమాలీల ఎరియర్స్ తక్షణమే చెల్లించాలి : సీఐటీయూ

విశాలాంధ్ర - రంపచోడవరం : జీసిసి హమాలిలకు 2022 జనవరి నుండి ఇప్పటి వరకు రావలసిన ఎరియర్స్ చెల్లించకపోవడం చాలా దుర్మార్గం అని సీఐటీయూ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి జీసిసి హమాలీలకు రావాల్సిన ఎరియర్స్ ఇంతవరకు చెల్లించుకోవడం చాలా దుర్మార్గం అన్నారు. అలానే జి ఓ. అర్‌టి.03 తక్షణమే అమలు చేయాలనీ, అలానే వరదలు సమయంలో జీసీసీ హమాలీలు పనిచేసిన బకాయిలు కూడా ఇంతవరకు ఇవ్వక పోవడం చాలా సిగ్గుచేటు ఇంకో నెల ఆగితే మళ్ళీ వరదలు వచ్చే టైం కూడా దగ్గరకు వచ్చిందనీ, అయినా కూడా వారికి ఇంతవరకు వరదల్లో కష్టపడిన హమాలీలకు డబ్బులు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గ పరిస్థితి ఏర్పడింది. సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి ఒక కింట కి 22 ఉన్న దాన్ని పోరాట ఫలితాలు 25 రూపాయలు పెంచడం జరిగిన ద న్నారు. జీసిసి కార్యాలయం ముందు హమాలీలు నిరసన వ్యక్తం తెలియజేశారు. వారికి రావలసిన ఎరియర్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చింతూరు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ జీసిసి హమాలీలు స్వామి. చిచ్చుడి నాగు. అప్పారావు. తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డు ఉప్పర కాలనీలో 19.6 లక్షల రూపాయలు వ్యయం తో నూతనంగా నిర్మించి తలపెట్టిన సామాజిక భవనానికి వైయస్ఆర్సీపీ పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ గురువారం పాల్గొన్నారు ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం స్థానిక పిలకవానిపాలెం రోడ్‌లో నూతనంగా ప్రారంభించిన టి ఎస్ ఆర్ డెంటల్ క్లినిక్ ను సందర్శించి భవిష్యత్తులో క్లినిక్ మరింత వృద్ధి చెంది రోగిలకి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని ఈ ప్రాంత వాసులకు అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గులిగిందల లావణ్య వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణా రావు, 62 వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తోనంగి రమణమ్మ, చుక్కా వరలక్ష్మి పార్టీ సీనియర్ నాయకులు పొడుగు రాజు, వేణుగోపాల్ రెడ్డి, పిలక రమణ, అప్పల రెడ్డి, సూర్య ప్రసాద్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వరహాలు, ఉద్దా భాస్కర్, ముకుంద, బర్రి సంతోష్, చిప్పల సంతోష్, కృష్ణమూర్తి, దోనాద్రి రామారావు, గోవిందు, రామకృష్ణ,కోటా కృష్ణా, పెద్దాడ వెంకట రమణ, గుమ్మడి సత్యనారాయణ, అప్పలరాజు, వార్డు మహిళా నాయకులు కోట సుబ్బలక్ష్మి ఎస్ సత్యవతి, వెంకటలక్ష్మి, కె గౌరమ్మ సోషల్ మీడియా కోకన్వీనర్ స్పందన బాబురావు, సంపత్, నాయకులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, మహిళలు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం పాల్గొన్నారు.

మల్టిపుల్ మైలోమా రోగికి రెండవ బిఎమ్‌టి శస్త్రచికిత్స విజయవంతం

విశాలాంధ్ర/విశాఖపట్నం : భారతదేశంలోని ప్రముఖ క్యాన్సర్ ఆసుపత్రులలో ఒకటైన హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ విజయవాడ ఇటీవల మల్టిపుల్ మైలోమా అనే అరుదైన రోగసమస్యతో ఇబ్బంది పడుతున్న 59 ఏళ్ల మహిళకు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (బిఎమ్‌టి) విజయవంతంగా నిర్వహించింది. విజయవాడలోని హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్‌లో డాక్టర్ అమర్‌నాథ్ పోలిశెట్టి ఆధ్వర్యంలో హెమటాలజిస్టులు, కన్సల్టెంట్‌ల బృందం ఈ ప్రక్రియను నిర్వహించింది. రోగి ఎ.జయశ్రీ 10-12 సంవత్సరాల క్రితం మల్టిపుల్ మైలోమాతో బాధపడుతున్నారు. ఇటీవల విజయవాడలోని హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్‌లో చేరారు. ఆ సమయంలో ఆమె వ్యాధి అధునాతన దశలో ఉంది. ఎ.జయశ్రీకి 6 సంవత్సరాల క్రితం వేరే ప్రైవేట్ ఆసుపత్రిలో ఆమెకు బిఎమ్‌టి చికిత్స జరిగింది. అయితే 2021లో వ్యాధి మళ్లీ తిరగబడిరది. కన్సల్టెంట్లు అప్పుడు కీమోథెరపీని ప్రారంభించారు. అయినప్పటికీ, ఔషధాలకు ప్రతిస్పందన తగినంత ప్రభావవంతంగా లేదు. హెచ్‌సిజి కన్సల్టెంట్ల బృందం సూచించిన విధంగా ఇమ్యునోథెరపీని ప్రారంభించిన తర్వాత మెరుగుదల సంకేతాలను కనిపించాయి.

ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకంలో పరిశ్రమల స్థాపనకే దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం క్రింద వివిధ పరిశ్రమల్ని నెలకొల్పడానికి దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఖాదీ , గ్రామీణ పరిశ్రమల మండలి సహాయ సంచాలకులు డా:: వి. పద్మ తెలిపారు. రూ.50.00 లక్షలు లోపు ఉత్పత్తి పరిశ్రమలకు రూ.20.00 లక్షలు లోపు సేవారంగం పరిశ్రమలు నెలకొల్పేందుకు వివిద బ్యాంకులు రుణాలు అందజేస్తాయన్నారు. అభ్యర్థులు దరఖాస్తుల్ని ఆన్ లైన్ లో మాత్రమే పెట్టుకోవాలన్నారు. 18 ఏళ్ల వయస్సు పైబడిన వారు కనీసం ఎనిమిదో తరగతి చదివిన వారు దరఖాస్తు చేయడానికి అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్. 73967492369441724353 లో సంప్రదించగలరు లేదా అనకాపల్లి నందు గల ఖాదీ గ్రామీణా పరిశ్రమల మండలి కార్యాలయం నందు సంప్రదించగలరనీ ఆమె తెలిపారు.

బోయవాల్మీకి, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేరిస్తే సహించేది లేదు

యువజన కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు సూరిబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : బోయవాల్మీకి, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేరిస్తే సహించేది లేదని, వైకాపా ప్రభుత్వం శాసనసభలో చేసిన అనుకూల తీర్మానాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని యువజన కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర సూరిబాబు అన్నారు.. గురువారం ఆయన పాత్రికే యులతో మాట్లాడుతూ అధిక జనాభా కలిగి, ఇప్పటికే అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చాలనుకోవడం గిరిజనుల హక్కులను హరించడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల చట్టాలు, హక్కులతో ఆటలాడుతుందని, గిరిజనుల సహనాన్ని పరీక్షించాలని చూస్తే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అధిక జనాభా కలిగిన బోయవాల్మీకి, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చాలని వైకాపా ప్రభుత్వం చేస్తున్న ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఓటు బ్యాంక్ రాజకీయాలు మాని, శాసనసభలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజనుల గొంతు శాసన సభ కు వినిపించేలా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

చిత్రలేఖన పోటీల వల్ల సృజనాత్మకత పెరుగుతుంది

విశాలాంధ్ర - మల్కాపురం : చిత్రలేఖన పోటీల్లో పాల్గొనడం వల్ల సృజనాత్మక శక్తి పెరిగి, మేధస్సు వికసిస్తుందని ప్రముఖ కవి కె. సత్తిరాజు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో గురువారం నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా ఆయన చిత్రలేఖన పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ- చిత్రలేఖన పోటీల వల్ల ఊహా శక్తి, పరిశీలనా జ్ఞానం పెరుగుతాయని అన్నారు. అనంతరం పోటీలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ నిర్వహించారు. పోటీలలో దాదాపు 50 మంది చిన్నారులు పాల్గొని, ప్రకృతి రమణీయతపై, పర్యావరణం పై చిత్రాలను వేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా బి.సత్యానందం, తనుషా వ్యవహరించారు. పోటీల అనంతరం చిన్నారులకు గేయాలను నేర్పారు. కార్యక్రమంలో చిన్నారులు ఆసక్తితో పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా ఉంటా : జెడ్పీటీసీ సభ్యులు మత్స్యలింగం

విశాలాంధ్ర - హుకుంపేట : గిరిజనుల కష్టా, నష్టాల్లో అన్ని వేళల తోడుగా ఉంటామని జెడ్పిటిసి సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు. గురువారం మండలంలోని దుర్గం పంచాయితీ బంగారం గరువు, ఓల్డా పంచాయితీల్లోని నూర్పిరాయి, నిట్టపుట్టు గ్రామల్లో వరబోయిని బొంజుబాబు, రత్నమ్మ దంపతులకు చెందిన చిన్నారి,వరబోయిని చిట్టి బాబు,రత్నకుమారి దంపతులకు చెందిన చిన్నారి, సీదరి నాగేశ్వర రావు, మహేశ్వరిల చిన్నారులు ఇటీ వల ఆకాశ్మీకంగా మృతి చెందారని గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు వెంటనే ఆ గ్రామాలకు జెడ్పిటిసి సందర్శించారు ఈ సందర్భంగా మృతి చెందిన చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు పరామర్శించారు.చిన్నారులు ఏ విదంగా మృతి చెందారన్న విషయం పై అడిగి తెలుసుకున్నారు. చిన్నారు లు ఎటువంటి లక్షణాలు లేకుండా ఆకాశ్మీకంగా మృతి చెందారని కుటుంబ సభ్యులు వివరించడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ని జిల్లా వైద్యాధికారులను పోన్ ద్వారా మెడికాల్ క్యాంపుల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.